మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహబూబాబాద్: మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. 23వ వార్డు కౌన్సిలర్ మార్నెని శ్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం వార్డు పరిధితో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీతామహాలక్ష్మిని కమిషనర్ టి.ప్రసన్నరాణిని, జెడ్పీ సీఈఓ రమాదేవి, వైద్యులు సౌజన్య, సూర్యకుమారిని కౌన్సిలర్ సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మహబూబ్ పాషా, మార్నెని రఘు, వార్డు మహిళలు పాల్గొన్నారు.



మహబూబాబాద్: సీతామహాలక్ష్మిని సన్మానిస్తున్న కౌన్సిలర్



మహబూబాబాద్ రూరల్: దంపతులను సన్మానిస్తున్న క్లబ్ బాధ్యులు



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న నాగవాణి



గార్ల ఆశ్రమ పాఠశాలలో..



డోర్నకల్: గర్భిణులకు సీమంతం చేస్తున్న సీడీపీఓ

మహిళలను గౌరవించాలి

మహబూబాబాద్ రూరల్: మహిళలను గౌరవించాలని డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. వాసవీ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో మహిళా దినోత్సవ సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ కూలీగా పనిచేసి తన ముగ్గురు సంతానాన్ని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన తండ సమక్కరాములు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ బాధ్యులు మాలె యోగీశ్వరరావు సునీత, క్లబ్ కపుల్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్ రమ్య, ప్రధాన కార్యదర్శి జంగాల సదాశివుడుజ్యోతి, కోశాధికారి నవీన్ కుమార్ లక్ష్మి ప్రసన్న, దాతలు యోగీశ్వరరావుసునీత, లక్ష్మీ నారాయణజయలక్ష్మి, ప్రశాంత్ వాణి, శ్రీనివాస్ సత్యవతి పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మానుకోట మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఎల్లమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు తేజావత్ సంధ్యారాణి, అంకెపాక అరుణ, శీలం భాగ్యలక్ష్మి, పర్వీన్‌సుల్తానా, కాలా మానికాజైన్‌లతో పాటు సీడీపీఓ ఎల్లమ్మ, ఎంపీడీఓ అపర్ణ, పీహెచ్‌సీ వైద్యురాలు కనకదుర్గ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమీషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పోటీలు

కురవి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో గాయత్రీ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ఆటల పోటీలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, ఏపీఎం కిరణ్‌కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలేఖ్య, కార్యదర్శి షకీరా, కోశాధికారి నీలమ్మ, సిబ్బంది సతీష్, రామారావు, కృష్ణయ్య, మంజుల, వసుమతి, సులోచన, ఇందిర, వీఓఏలు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్: దళిత, గిరిజన, మైనార్టీలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు అరికట్టాలని పీఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి సామ రజిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవంలో భాగంగా ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కంబాలపల్లిలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు పత్తిపాటి రమణమ్మ, ఎండి కవిత, నీలమ్మ, సైదమ్మ, పూలమ్మ, జయమ్మ, ఉమా, భద్రమ్మ, సరళ, రేణుక, పద్మ, స్వరూప పాల్గొన్నారు.

గార్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక గిరిజన బాలికల వసతిగృహంలో మహిళా ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు బోకెలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు హెచ్ఎం కోటేశ్వరి, లక్ష్మిదేవి, అనురాధ, రుక్కి, సుజాత, రామ్‌కుమారి, పద్మ, రాజమణి పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో సత్తా చాటాలి

మహబూబాబాద్ అర్బన్: మహిళలు, బాలికలు అన్నిరంగాల్లో తమ సత్తా చాటాలని సీడబ్ల్యూసీ చైర్మన్ డాక్టర్ ఎస్.నాగవాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగవాణి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఆఫీసర్లు మమత, రత్నమాల, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వేణుగోపాల్, రాజేందర్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

కురవి: కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి విజయవాసురాజు, ఎంపీటీసీ ధరావత్ అర్జున్, ఉప సర్పంచ్ ధరావత్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

పెద్దవంగర: ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని కొరిపల్లి గ్రామంలోని జీపీ కార్యాలయంలో కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల శోభప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు,

మరిపెడ రూరల్: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అజ్మీరతండా సర్పంచ్ బానోతు దేవికశ్రీను అన్నారు. తండాలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామోజీ, ఉపసర్పంచ్ మల్సూర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్ తండా గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి, ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, వార్డు సభ్యులు వెంకటేష్, కిషన్, మంగమ్మ, కార్యదర్శి షకిల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ జవ్వాది రామ్మోహన్, ఎంపీటీసీ సభ్యురాలు నంజాల నాగమణి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు ప్రియాంక, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులు

బయ్యారం: ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక సోమవారం బయ్యారంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మధార్, ప్రధాన కార్యదర్శిగా శివారపు శ్రీధర్, ఉపాధ్యక్షులుగా వీరభద్రం, లింగ్యాతోపాటు పలువురు సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం



మరిపెడ: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందని ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మహిళ, శిశు మాసోత్సవాల సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీఓ నరేష్, సీడీపీఓ శిరీషా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గార్ల: మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ వట్టం జానకిరాణి సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ ఎస్‌డీ సలీం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో విద్యార్థి ప్రతిభ



తొర్రూరు రూరల్: జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కుమ్మరి రాజు ప్రతిభ కనబరిచాడు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన రాజును, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని ఉపాధ్యాయులు అభినందించారు.

పాకాల ఏటి వద్ద రైతుల ధర్నా



గార్ల: పాకాల ఏటికి ఎస్సారెస్పీ కెనాల్ నీళ్లు విడుదల చేసి వరిపంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం గార్ల పాకాల ఏటి వద్ద సీపీఐ పార్టీ నాయకులు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, గ్రీవెన్స్‌లో పాకాల ఏటికి నీటిని విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సర్పంచ్ తారాబాయి, వెంకటేష్, రైతులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, రాముడు, శ్రీనాథ్, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..



పెద్దవంగర: కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఎవరూ అధైర్యపడొద్దు అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని గంట్లకుంట చెందిన చెరుకు శోభన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన చెన్న సోమయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో హరీశ్, మద్దెల అంజనేయులు, కుమార్, సత్యం ఉన్నారు.

పరీక్ష ప్యాడ్ల అందజేత

మహబూబాబాద్ అర్బన్: భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మానుకోట మున్సిపల్ పరిధి ఈదుల పూసపల్లి 5వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్సిళ్లు భగత్ సింగ్ స్టడీ సర్కిల్ గౌరవ సలహాదారు, రాష్ట్ర ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ మార్నేని వెంకటేశ్వరరావు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు, క్లాం వీరారెడ్డి, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ జిల్లా గౌరవ సలహాదారు సోమ గోవర్ధన్, నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



ప్రైమరీ స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కేసముద్రం: అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో మన ఊరు -మన బడిలో భాగంగా నిర్మించిన ప్రైమరీ మోడల్ స్కూల్, సబ్‌సెంటర్, బాలవికాస్ ఆధ్వర్యంలో గ్రామానికి అందజేసిన వైకుంఠరథం, రావుల సామినిదేవి, రంగారెడ్డిల జ్ఞాపకార్థకంగా తాళ్లపూసపల్లి సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి దంపతులు గ్రామానికి అందజేసిన రూ.85వేల విలువైన బాడీఫ్రీజర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.10లక్షల నిధులతో చేపట్టే సీసీరోడ్డు, రూ.20 లక్షలతో గ్రామంలో చేపట్టిన మెటల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కేసముద్రంవిలేజ్, ఉప్పరపల్లి గ్రామాల్లో నిర్మించిన సబ్‌సెంటర్‌లను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో 93 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశాడు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, నాయకుడు రావుల రవిచందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ

నెల్లికుదురు: అటవీ హక్కుల చట్టం-2006 అమలు తీరుతెన్నులు, అటవీ రక్షణ 2022 నియమాల సాక్ష్యం పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు ఏఐకేఎంఎస్ జిల్లా కోషాధికారి ఆలకుంట్ల సాయన్న తెలిపారు. సోమవారం పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. హక్కులు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును ఎండగడుతూనే హక్కుల అమలు కోసం ఉద్యమిస్తున్న ప్రజాసంఘాల ఐక్య పరిశీలన పోరును తీసుకొస్తున్నదే ఈ పుస్తకం సారాంశం అన్నారు. దీనికి ఈనెల 20న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాటోతు భిక్షపతి, అశోద్ యాకూబ్, గోవింద, హనుమ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యులను గుర్తించాలి

తొర్రూరు: ఆర్ఎంపీ వైద్యులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ సర్వర్‌పాషా, జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ సత్తాచాటాలి

మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా క్రీడాకారులు క్రీడారంగంలోనూ సత్తా చాటాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మానుకోట క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో మున్సిపాలిటీ కప్ 2023 సీజన్ 1లో రెండు వారాల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కాగా సోమవారం 12, 13వ వార్డుల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. 13వ వార్డు విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యాళ్ల మురళీధర్ రెడ్డి, చిట్యాల జనార్దన్, బాలునాయక్, భాస్కర్, విజయ్, ఆర్గనైజర్ జాకీర్ పాల్గొన్నారు.



విజేతకు ట్రోఫీ అందజేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

సకాలంలో వేతనాలు అందించాలని నిరసన

తొర్రూరు: మున్సిపల్ కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని మున్సిపాలిటీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ అనుబంధ మున్సిపాలిటీ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. మూడు నెలలుగా వేతనాలు లేక మున్సిపాలిటీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నెల 8న మంత్రి కేటీఆర్ తొర్రూరుకు రానున్న తరుణంలో వేతనాలు మంజూరు చేయాలన్నారు. మంత్రి దయాకర్‌రావు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నరసింహ, నాయకులు వెంకన్న, శేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

పేదలపై ఆర్థికభారం మోపడం సరికాదు



ఆందోళన చేస్తున్న నాయకులు, బాధితులు

మహబూబాబాద్: జీఓ 59 పేరుతో ప్రభుత్వం పేదలపై ఆర్థికభారం మోపడం సరికాదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కె. శశాంకకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. 125నుంచి 300గజాల వరకు ఉన్న స్థలాలకు నామమాత్రపు ఫీజుతో క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 59 దరఖాస్తు దారులకు లక్షల్లో ఫీజు చెల్లించాలని నోటీసులను అధికారులు జారీ చేశారన్నారు. బీఆర్ఎస్ పేదలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరికాదని వెంటనే ఆ జీఓను సవరించి పేదలకు న్యాయం చేయాలన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, రవీందర్, సాంబలక్ష్మి, పద్మ, మహేష్, బాధితులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేయాలి



కల్వర్టు వద్ద రాస్తారోకో చేస్తున్న నాయకులు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పరిధిలోని వ్యవసాయ గోదాం పక్కనున్న ప్రధాన రహదారిపై కల్వర్టు పాడైపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్అండ్‌బీ అధికారులు నిద్రమత్తు వీడటం లేదని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పాడైపోయిన కల్వర్టు వద్ద సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు, భూక్య బిచ్చా, బొల్లం ఎల్లయ్య, ఏర్పుల ఉప్పలయ్య, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి



మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్‌కుమార్

గూడూరు: మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించినపుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతామని తహసీల్దార్ అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని పొనుగోడు రైతు వేదికలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ముఖ్యంగా మహిళలు, పిల్లలకు అందుబాటులో ఉండే అంగన్‌వాడీ ఉద్యోగులు పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ, చిరుధాన్యాల ఉపయోగంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నలమాస వెంకన్నగౌడ్, ఎస్సై బొల్లగాని సతీష్‌గౌడ్, ఎంపీడీఓ రోజారాణి, డాక్టర్ యమున, పొనుగోడు ఎంపీటీసీ రజిత, ఉప సర్పంచ్ భిక్షపతి, చైల్డ్‌లైన్ అధికారి వీరన్న, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలి

బయ్యారం: 50 ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య మాట్లాడుతూ..చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌కె మధార్, రామగిరి బిక్షం, బానోత్ నరసింహ, తుడుం వీరభద్రం, మేకపోతుల నాగేశ్వర్‌రావు, లింగన్న, మంగీలాల్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు కట్టకు రూ.5చెల్లించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు సోమవారం తహసీల్దార్ రాముకు వినతిపత్రం అందజేశారు. మనోహర్, మాన్యా, సీహెచ్ గణేష్, రుక్మారావు, మంగీలాల్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్రికెట్ కిట్ పంపిణీ

బయ్యారం: మండలంలోని నారాయణపురం గ్రామ యూత్ సభ్యులకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తిగౌడ్ క్రికెట్ కిట్‌ను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, చిన్నబోయిన హరీశ్, నరేందర్, శ్రీను, వెంకట్, వంశీ, నవీన్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

కేసముద్రం: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకన్న, మౌలానా, రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

కాల్వ పరిశీలన

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామ సమీపంలోని డీబీఎం-48 ఎస్సారెస్పీ కాల్వకు ఓటీ పాయింట్ ఏర్పాటు కోసం సోమవారం ఎస్సారెస్పీ ఈఈ నారాయణ, డీఈ కుమారస్వామి, ఏఈ శివకుమార్‌లు కాల్వను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు గంట బాలక్రిష్టారెడ్డి, మామిడాల శ్రీనివాస్, రామ్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మాదారపు వెంకయ్య గడ్డివామికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. అగ్నిమాపక వాహనం చేరుకొని సిబ్బంది మంటలు ఆర్పేశారు.

వీడ్కోలు సమావేశం

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జర్పుల కాలునాయక్, అఫ్జల్, ప్రిన్సిపాల్ థామస్‌బెన్ని, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గైడ్‌ల పంపిణీ

కొత్తగూడ: పొగుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాదిరెడ్డిపల్లి ఎంపీటీసీ ననుబోతుల స్వప్నలింగన్న సోమవారం గైడ్‌లను పంపిణీ చేశారు.

విహారయాత్రకు తరలిన విద్యార్థులు

తొర్రూరు: డివిజన్ కేంద్రానికి చెందిన ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు సోమవారం విహారయాత్రకు తరలివెళ్లారు. హెచ్ఎం గుంటుక యాకయ్య ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, లక్నవరం, వేయిస్తంభాల గుడి, తదితర ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. ఉపాధ్యాయులు సోమేశ్వర్, విమలాదేవి, రోజారాణి, రేణుక, స్వప్న పాల్గొన్నారు.

గ్రామసభ వాయిదా

కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమం కోసం సోమవారం గ్రామ సభ నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమం విషయం పక్కదారి పట్టింది. గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల గురించి ఆన్‌లైన్ చేసుకున్న పేదలు గ్రామసభకు వచ్చి గొడవకు దిగారు. దీంతో గ్రామసభ గందరగోళంగా మారింది. చేసేది ఏమిలేక గ్రామసభను వాయిదా వేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

నివాళి..

మరిపెడ రూరల్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ గారి సోదరి శారదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా ఆమె దశదినకర్మకు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హాజరై నివాళులర్పించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

రుణాలు ఇవ్వాలి

తొర్రూరు: మహిళలకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరుతూ మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన పలువురు మహిళలు సోమవారం ఏపీజీవీబీ బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరిపిరాలలో శ్రీకృష్ణ పేరిట మహిళా గ్రూపు ఏర్పాటు చేసుకుని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. లోను కోసం కొన్ని రోజులుగా బ్యాంకు చుట్టు తిరుగుతున్నా మేనేజర్ పట్టించుకోవడం లేదన్నారు. క్రాప్‌లోన్లు తీసుకున్నారనే సాకుతో లోన్లు ఆపడం సరికాదన్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం ఆటో అదుపు తప్పి బోల్తాపడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి శివారు తండాకు చెందిన కొంతమంది కురవిలో శుభకార్యానికి హాజరై ఆటోలో తిరిగి వెళ్తుండగా ఉయ్యాలవాడ క్రాస్‌రోడ్డు శివారులో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడటంతో వృద్ధుడికి తీవ్ర గాయాలు కాగా ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదవుతుందనే భయంతో గాయపడ్డ వారు ఆటోతో సహా ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు.

మండల అధ్యక్షుడిగా సంతోష్



గంగారం: బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా కొండూరి సంతోష్‌ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు మండల అధ్యక్షుడు జనగాం వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

టీడీపీ సభ్యత్వ నమోదు

కొత్తగూడ: టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. మండల నాయకులు భద్రు, సుధాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని పెనుగొండ గ్రామ జెడ్పీఎస్ఎస్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎస్‌ఏ ఫారుక్, అంజయ్య, రవికుమార్, శ్రీధర్, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.